# LOS ANGELES కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## ఓటు వేయడానికి వేతనంతో కూడిన సెలవు

**ఓటు సెంటర్లు ఎలక్షన్ రోజుకు 10 రోజుల ముందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఎలక్షన్ రోజున, ఆ సమయాలను ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పొడిగిస్తారు.**




మీరు ఆ సమయంలో పనిలో ఉండాలని షెడ్యూల్ చేయబడి ఉంటే మరియు రాష్ట్రవ్యాప్త ఎలక్షనులో ఓటు వేయడానికి మీకు పనిసమయాల వెలుపల తగినంత సమయం లేకుంటే, California చట్టం మీరు ఎటువంటి వేతనం కోల్పోకుండా ఓటు వేయడానికి రెండు గంటల వరకు సెలవు తీసుకోవడానికి మీకు అనుమతిస్తుంది.

మీరు ఓటు వేయడానికి అవసరమైనంత సమయం తీసుకోవచ్చు, కాని ఆ సమయంలో కేవలం రెండు గంటలు మాత్రమే చెల్లించబడుతుంది.

మీరు మీ ఎంప్లాయరుతో మరో ఏర్పాటు చేసుకుంటే తప్ప, ఓటింగ్ కొరకు మీ ఖాళీ సమయం మీ రెగ్యులర్ వర్క్ షిఫ్ట్ ప్రారంభంలో లేదా చివరిలో మాత్రమే ఉంటుంది, ఇది ఓటింగ్ కోసం ఎక్కువ ఖాళీ సమయాన్ని ఇస్తుంది మరియు మీ సాధారణ పని షిఫ్ట్ నుండి అతి తక్కువ సమయాన్ని తీసుకోవడానికి అనుమతిస్తుంది.

ఎలెక్షనుకు మూడు పని రోజుల ముందు మీకు ఓటు వేయడానికి సమయం కావాలని మీరు భావిస్తే, ఎలెక్షనుకు కనీసం రెండు పని రోజుల ముందు మీరు తప్పనిసరిగా మీ ఎంప్లాయరుకు తెలియజేయాలి.

# LOS ANGELES కౌంటీ
# రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## ఓటు వేయడానికి వేతనంతో కూడిన సెలవు

## ఓటింగ్ కొరకు ఎంప్లాయీకి వేతనంతో కూడిన సెలవుకు సంబంధించి ఎంప్లాయర్లకు నోటీసు

**రాష్ట్ర చట్టం (California ఎలక్షన్స్ కోడ్ సెక్షన్ 14001) ప్రకారం ఎంప్లాయర్లు తమ ఎంప్లాయీలకు రాష్ట్రవ్యాప్త ఎలక్షనులో ఓటు వేయడానికి వేతనంతో కూడిన సెలవు తీసుకోవడానికి నిబంధనలను సూచించే నోటీసును పోస్ట్ చేయాల్సి ఉంటుంది.**

**ఈ నోటీసు యొక్క నమూనా మీ సౌలభ్యం కొరకు ఈ పేజీకి వెనుక ప్రింట్ చేయబడింది.**

**ప్రతి రాష్ట్రవ్యాప్త ఎలక్షనుకు కనీసం 10 రోజుల కంటే తక్కువ కాకుండా, ఎంప్లాయీలు తమ పని ప్రదేశానికి వచ్చి వెళ్లేటప్పుడు, ఆచరణ సాధ్యమైతే, పని చేసే ప్రదేశంలో లేదా మరెక్కడైనా ఈ నోటీసును వారికి స్పష్టంగా కనిపించేలా పోస్ట్ చేయాలి.**

**ఈ నోటీసు లేదా ఇతర ఎలక్షన్ సంబంధిత సమాచారం గురించి మీకు ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి (800) 345-VOTE (8683) వద్ద రాష్ట్ర కార్యదర్శి ఓటర్ హాట్‌లైన్‌ని సంప్రదించండి.**

ఎంప్లాయీలు ఓటు వేయడానికి పనివేళల వెలుపల తగినంత సమయం లేకుంటే మాత్రమే ఓటు వేయడానికి వేతనంతో కూడిన సెలవుకు అర్హులు. ఉద్యోగాల కారణంగా అలా చేయలేని వర్కర్లకు ఓటు వేసే అవకాశాన్ని కల్పించడం చట్టం యొక్క ఉద్దేశ్యం.

ఎలక్షన్ రోజున పోలింగ్ ఉదయం 7:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు తెరిచి ఉంటుంది.

ఎంప్లాయీలకు ఓటు వేయడానికి అవసరమైనంత సమయం ఇవ్వవచ్చు, కానీ గరిష్ఠంగా రెండు గంటలు మాత్రమే చెల్లించబడుతుంది.

ఓటింగ్ కోసం తమకు అదనపు సమయం అవసరమని ఎంప్లాయీలు ముందస్తు నోటీసు ఇవ్వాలని ఎంప్లాయర్లు కోరవచ్చు.

ఎంప్లాయీ యొక్క షిఫ్ట్ ప్రారంభంలో లేదా ముగింపులో మాత్రమే సమయం తీసుకోవాలని ఎంప్లాయర్లు కోరవచ్చు.

CALIFORNIA ELECTIONS CODE SECTION 14000

Rev. 4/2022